AP 4PG 31 10 2025 FRIDAY qxp_Layout 1 31-10-2025 05:35 AM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శుక్రవారం 31 అక్టోబర్ 2025

# ఆత్మకూరులో మండల స్థాయి సమీక్ష సమావేశం

ఆత్మకూరు, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని గురువారం రోజున గ్రామ సచివాలయం నందు ప్రభుత్వ అధికారులతో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి ఒకటిన్నర సంవత్సరం ఆయన సందర్భంగా ఈ ఒకటిన్నర సంవత్సరం కాలంలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ ముందుకు తీసుకురావాలని ఆమె అన్నారు. అలాగే త్రాగునీరుకి సంబంధించి అభివృద్ధి పనులు కూడా జరుగుతూనే ఉన్నాయి. చాలా వరకు రెండు గ్రామాల్లో కూడేరు మండలంలో ఒక గ్రామం అదేవిధంగా ఫారెస్ట్ లో చాలా ఇబ్బందికరంగా ఉంటే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి కలెక్టర్ తో కూడా మాట్లాడి దాదాపు 6 నెలలుగా దీనిపైన దృష్టి పెట్టి పైప్లైన్ కూడా మొదలు పెట్టడం జరిగింది. మరి హైవేలో కూడా పంపనూరు వద్ద ట్యాంకు ఒకటి రెడీ అవుతుందన్నారు. అది రెడీ అయితే పని పూర్తి అవుతుందిని పంపునూరు వద్ద స్థలం కూడా కేటాయించాం ట్యాంక్ ఏర్పాటు చేస్తే.... అది కూడా తొందరగా ఏర్పాటు చేయమని ఈఈ చెప్పాం, అలాగే మొన్ననే సమీక్ష సమావేశంలో కూడా ఇదే చెప్పాం, ఇంకా కొన్ని సమస్యలుంటే బిల్లు రాక వాళ్ళు కూడా ముందుకు రాలేని పరిస్థితి ఉందిని మూడు కోట్లు, ఆరు కోట్ల దాకా రావాలి అన్నారు. అది కూడా మేము మాట్లాడం 50% అయినా ఇస్తే ఇది కూడా పూర్తి చేస్తారని కచ్చితంగా ప్రతి ఇంటికి నీరు ఇవ్వాలనే లక్ష్యాన్ని మనం పెట్టుకున్నాం కాబట్టి అది కూడా మనం పూర్తి చేయొచ్చు అని ఆదేశించాం, ఇంకా ఎక్కడైనా నీరు సమస్య ఉంటే కొళాయిలు వేయాలని ప్రతిపాదన ఏమైనా ఉంటే మా ముందుకు తీసుకురావాలని నాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ అంటే ఏమిటంటే ఆత్మకూరులో బీసీ కాలనీలో నీటి సమస్యలు తీర్చే విధంగా జైఈ ప్రత్యేకత చొరవ చూపాలని ..ఇక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి టెంపుల్ వద్ద త్రాగునీరు అభివృద్ధి కోసం 30 లక్షల టెండర్ తెప్పించాం అది కూడా జల జీవన్ మిషన్ కు సంబంధించిన కాంట్రాక్టర్లు ఉత్సాహంగా ముందుకు వస్తే అక్కడ కూడా పని పూర్తి అవుతుంది. ఆత్మకూరు మండల కేంద్రంలోని బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంది. వాటితో పాటు అక్కడ బస్టాండ్ వద్ద మౌలిక ఏర్పాట్లు (బాత్రూం టాయిలెట్స్) కోసం శానిటేషన్ కింద పంపనూరు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వద్ద అభివృద్ధి పనులు చేయడానికి 90 లక్షల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టాం, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అలాగే జూనియర్ కాలేజ్ నందు పనులు చేపడతాం, అలాగే ఆత్మకూరు ఆర్డిటి స్కూల్ వద్ద డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడతాం అలాగే ఎస్సీ కాలనీ స్మశానానికి సంబంధించి 40 లక్షల రూపాయలు శాంక్షన్ కి ప్రతిపాదనలో







పెట్టాం... అలాగే సింగంపల్లి ఎస్సీ కాలనీ నందు పైప్లైన్ పోయిందని నా దృష్టికి రావడం జరిగింది అక్కడ కూడా పంచాయతీ వారు పైప్లైన్ మరమ్మతు పనులు చేపడతారు. అదేవిధంగా విద్యాశాఖకు సంబంధించి స్కూల్లో చదువుతున్న పిల్లలకు పూర్తిస్థాయిలో ఆఫర్ ఐడిని నమోదు చేయాలి. అప్పుడే విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ ఫలాలు వర్తిస్తాయి. ఇక ఇల్లు నిర్మాణానికి వస్తే తోపుదుర్తిలో 47 ఇల్లు నిర్మాణంలో ఉంటే అందులో 29 పూర్తి కాగా 18 పెండింగ్లో ఉన్నట్టు తెలిసింది. ఇంకా 20 27 ఇల్లు చివరి దశలో ఉన్నాయి. అలాగే సింగంపల్లి లో 19 కొత్త ఇల్లు నిర్మాణానికి ప్రతిపాదన పంపాం 2 ఇల్లులు పెండింగ్లో ఉన్నట్లు తెలిసింది త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే తలపురులో ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి 15 వేల రూపాయలు బిల్లు వచ్చిన తర్వాత లబ్ధిదారుల గృహ నిర్మాణం ఎందుకు డిజేబుల్ లో ఉందని హౌసింగ్ ఏఈని అడిగి తెలుసుకున్నారు. డిజేబుల్ లో ఉన్నటువంటి ఇల్లు నిర్మాణ పనులను త్వరలోనే పరిష్కరించే విధంగా ప్రయత్నించాలని ఆమె అన్నారు. అలాగే ఎన్టీఆర్ నూతన గృహ నిర్మాణానికి 1.51 వేల ఇల్లు సాంక్షన్ కు ప్రతిపాదనలు పంపాము. అందులో ఒక ఆత్మకూరు మండలానికే 510 ఇల్లు నిర్మాణాన్ని చేపట్టడానికి సంకల్పిస్తున్నాం, అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు నిధులు సరిపోదని ఎంపీ నిధుల కింద 25 లక్షల రూపాయలు పెంచే విధంగా ఎంపీ తో కూడా మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని సచివాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణం 3.6 లక్షల రూపాయలతో నిర్మాణాన్ని పూర్తి చేసాం అదేవిధంగా మండల వ్యాప్తంగా 24 అంగన్వాడి కేంద్రాలు ఉంటే అందులో వడ్డేపల్లి లో రెండు ఐసిడిఎస్ కేంద్రాలు ఉన్నాయి. అందులో ఓకే టీచర్ షిఫ్టింగ్ పద్ధతిలో విధులకు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పు అని ఆమె అన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు అంగన్వాడీ టీచర్లు ప్రయత్నించాలని అలాగే కరెంటు విషయానికొస్తే మండల పరిధిలోని సిద్ధిరాంపురం లో రెండు సబ్స్టేషన్లను పూర్తి చేయడం జరిగింది. ప్రస్తుతానికి 285 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ఇచ్చాం మరి అదనంగా 500 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ప్రతిపాదనలు ఇచ్చాం, అలాగే మండల పరిధిలోని 25 ఎకరాలలో 5 మెగావాట్స్ విద్యుత్ ఏర్పాటు చేయడానికి పర్యావరణ అనుమతులను సిద్ధం చేస్తున్నామని ఆమె అన్నారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాలు కు ఇటీవల 13 కోట్లను స్త్రీ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని అది కూడా మహిళా సంఘాల సమన్వయంతో ఇంకా అదనపు సంఘాలకు ఇచ్చే విధంగా ఏపిఎం ప్రత్యేకత చొరవ చూపాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీ నాయక్, ఎంపీడీవో లక్ష్మీ నరసింహ, మండల కన్వీన బోయ గంతి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు,హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, ఎంపీటీసీ పారిజాతమ్మ, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ నందు కంప్యూటరు ల్యాబ్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

- 18.50 లక్షల ఎస్ఎస్ఏ నిధుల శిలాఫలకం ఆవిష్కరణ
- 1.25 కోట్లతో అదనపు గదుల నిర్మాణం
- ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

ఆత్మకూరు, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

ఆత్మకూరు కస్తూరిబా గాంధీ పాఠశాల నందు గురువారం రోజున రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కేజీబీవీ పాఠశాలలోనే 18.50 లక్షల ఎస్ఎస్ఏ నిధుల శిలాఫలకాన్ని ఆవిష్కరించి అనంతరం విద్యార్థినీలు మరియు ఉపాధ్యాయులతో కలిసి కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థినిల భవిష్యత్తు కోసం అత్యంత పరిజ్ఞానంతో కూడిన కంప్యూటర్లను అందించడం జరిగిందని విద్యార్థినిలు కంప్యూటర్ పరిజ్ఞానంపై పట్టు సాధించి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతరం విద్యార్థినిలు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. విద్యార్థుల ప్రతిభను చూసి ప్రసంశించారు. రూ.1.25 కోట్ల ఎస్ఎస్ఏ నిధులతో నిర్మిస్తున్న అదనపు భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత విద్యాశాఖలో అనేక మార్పులు



తీసుకువచ్చారని. ప్రాథమిక స్థాయి నుంచే టెక్నాలజీ పై అవగాహన పెంపొందించే విధంగా అనేక మార్పులు చేస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ విద్య కోసం ఖర్చు చేస్తున్నారన్నారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని.. ఉపాధ్యాయులు సూచించే విజ్ఞానం వైపు అడుగులు వేయాలని, టెక్నాలజీకి దగ్గరగా ఉండాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## పై సస్పెన్షన్ వేటు ముక్తకంఠంతో ఖండించిన పజా సంఘాలు

అనంతపురం, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

మండల విద్యాశాఖ అధికారి రామచంద్ర తన అవినీతిని ప్రశ్నిస్తున్న గొంతు నొక్కడం కోసం ఎలాంటి తప్పు జరగకపోయినా జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి శైలజ తన భర్త సహాయంతో ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఏకపక్ష నిర్ణయంతో సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యాశాఖలో రిజర్వేషన్ వర్గాలకు రావాల్సినటువంటి ప్రయోజనాలను నిరంతరం ప్రశ్నిస్తున్నందుకు మండల విద్యాశాఖ అధికారి హెచ్ రామచంద్ర ను సమగ్ర శిక్ష ఏ పి సి శైలజ అగ్రకులం ఆహంభావంతో తన ప్రభుత్వం ఉందని జిల్లాలో ఉన్న దళిత ఆఫీసర్ మీద కుల వివక్ష కక్షగట్టి ఎప్పుడో మూడు సంవత్సరాల కిందట జరిగిన పనులలో తప్పు జరిగిందని తన బంధువు అయినా డిఈ జయరాం నాయుడుతో ఏకపక్షంగా ఒక ఫేక్ రిపోర్టు తయారుచేసి దాని మీద వివరణ అడగడం జరిగింది

కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దళిత ఆఫీసులను టార్గెట్ చేస్తూ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్ గారు రామచంద్ర సమక్షంలో జరిగిన పనిని జరగలేదని రామచంద్ర ను పిలవకుండా ఒక రిపోర్ట్ ఆధారంగా చేసుకొని రామచంద్రహొపని చేసినటువంటి స్కూల్ రికార్డులు ఓచర్లు పేరెంట్స్ కమిటీ తీర్మానాలు ఇచ్చి ఆర్జేడీ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు మూడు రోజులు గడువు ఇవ్వడం వలన సవివరమైన ఆధారాలతో ఎలాంటి తప్పు చేయలేదని సమాధానం ఇచ్చే లోపు ఏకపక్షంగా కుట్రపూరితంగా కొందరు అవినీతి అధికారులను ప్రశ్నిస్తున్నాడనికోపంతో మండల విద్యాశాఖ అధికారి రామచంద్ర ను వివరణ తీసుకోకుండా అక్రమంగా సస్పెండ్ చేయడం జరిగింది . రామచంద్ర పై మోపిన నిరాధారమైన ఆరోపణలను పలు ప్రజా సంఘాలు ఖండిస్తున్నాయి . ప్రజా సంఘ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి రామచంద్ర సస్పెన్షన్ వెనక్కి చేయకపోతే జిల్లా వ్యాప్త ఉద్యమాలకు చేపడతామని ప్రజా సంఘాలు హెచ్చరించడం జరిగింది





ఈ కార్యక్రమంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి రమణ రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనిమిది నాగభూషణం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వలిగొండ రామకృష్ణ జిల్లా అధ్యక్షుడు ముత్యాలరాజు రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి వినోద్ తరువాత అధ్యక్షుడు కోటి మల్లేష్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ నారాయణస్వామి ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాకలి శ్రీరాములు జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే రామతీర్థ జూటూరు రామాంజనేయులు నారాయణస్వామి నల్లప్ప సుబ్రహ్మణ్యం బిసి పరిరక్షణ సమితి బీసీ నాయకుడు సాకే నరేష్ లాయరు గుజ్జుల పోతులయ్య మాదిగ దండోరా అధ్యక్షుడు చిన్న పెద్దన్న లౌకిక రాజ్య పరిరక్షణ సమితి మండల రమేష్, నిర్వాసితుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాయినేనిహొగేంద్ర ప్రసాద్, ప్రజా ఉద్యమాల ఐక్య వేదిక కో ఆర్డినేటర్ డా. ముచ్చుకోట సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్, ఎస్పీలు భరోసా ఇవ్వలేరా?

అనంతపురం, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లా వ్యాప్తంగా భూకబ్జాలు జరుగుతున్నాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఎప్పుడు, ఎవరు తమ స్థలం కబ్జా చేస్తారోనని ప్రజలు భయపడుతున్నారని.. కలెక్టర్, ఎస్పీలు బాధితులకు భరోసా ఇవ్వలేరా? అని ప్రశ్నించారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిన్నరగా సొంత ఆదాయం పెంచుకునే పనిలో ప్రజాప్రతినిధులు మునిగిపోయారన్నారు. జిల్లా కేంద్రంలోనే రేషన్, లిక్కర్ దందా జోరుగా సాగుతోందని తెలిపారు. ప్రజాప్రతినిధులే మాఫియాగా ఏర్పడ్డారన్నారు. ఎప్పుడు ఎవరి భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. అనంతపురంలో ఎమ్మెల్యే అనుచరులే భూదందాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బుడగ జంగాలకు చెందిన భూములు, కృష్ణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ యజమానులకు చెందిన భూములు లాక్కునే పరిస్థితి వచ్చిందన్నారు. సాయినగర్‌లో అధికార పార్టీకి చెందిన వాళ్లే నకిలీ రిజిస్ట్రేషన్ చేసుకుని స్థలం కాజేయాలని చూశారన్నారు. ఇదంతా ప్రణాళిక ప్రకారమే జరుగుతోందని అన్నారు. పాపంపేట భూముల విషయంలోనూ ఇలాంటిదే జరుగుతోందన్నారు. ఇనాం, శోత్రియం భూముల పేరుతో జీపీఏలు చేయించుకుని స్థలాలు ఆక్రమించే పరిస్థితి వచ్చిందన్నారు. చివరకు 'మా దగ్గరకు రండి..పంచాయితీలు చేస్తాం' అనే స్థాయిలో అధికార పార్టీ నేతలు ఉన్నారని తెలిపారు. గతంలో ఇళ్లు





లేని వారికి స్థలాలు ఇస్తే వాటిని కూడా లాక్కుంటున్నారని తెలిపారు. శింగనమల నియోజకవర్గంలోని పసలూరు, అనంతపురంలోని చిన్మయనగర్‌లో స్థలాలను ఎమ్మెల్యే అనుచరులే ఆక్రమించుకుంటున్నారన్నారు. బాధితులు ఎవరికి వెళ్లి చెప్పినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. దోపిడీదారుల కంటే ప్రజాప్రతినిధులు బరితెగిస్తున్నారని తెలిపారు. చివరకు ప్రభుత్వ భూములను కూడా కబ్జా చేసు-్తన్నారని మండిపడ్డారు. రూపాయి రూపాయి కూడబెట్టుకుని ఎక్కడైనా భూములు కంటే వాటిపై కూడా కన్నేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టాం.. ఇప్పుడు సంపాదించుకుంటాం అనే రీతిలో ప్రజాప్రతినిధులు వెళు్తన్నారని తెలిపారు. అనంతపురంలో ఎక్కడ చూసినా మద్యం దందా సాగుతోందన్నారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలిశాయన్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం లభిస్తోందన్నారు. ప్రజాప్రతినిధుల ఆగడాలను కలిసికట్టుగా ఎదుర్కొని బాధితులకు వైఎస్ఆర్‌సీపీ అండగా నిలుస్తుందని తెలిపారు.

## "ప్రజల పిలుపు - బీజేపీ స్పందన" గిరిరాజ కాలనీ సందర్శించిన హరీష్ బాబు

ధర్మవరం, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని గిరిరాజ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక బీజేపీ నాయకులు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో, మంత్రి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గురువారం ఆ కాలనీని స్వయంగా సందర్శించారు. సందర్శన సందర్భంగా హరీష్ బాబు స్థానిక ప్రజలతో సమీక్ష జరిపి, వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ు వర్షాకాలంలో నిల్వవుతున్న నీటి సమస్య, పాడైపోయిన రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ లోపం, అలాగే కాలనీలో పెరిగిపోయిన జంగిల్ మరియు దాని వలన వ్యాపిస్తున్న దోమల సమస్యలపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన హరీష్ బాబు వెంటనే మునిసిపల్ అధికారులతో అక్కడికక్కడే సమావేశం నిర్వహించారు. కాలనీలోని రహదారుల మరమ్మత్తు, డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, జంగిల్ క్లియరెన్స్ పనులను అత్యవసరంగా ప్రారంభించాలంటూ అధికారులకు



సూచించారు.

"ప్రజల ఇబ్బందులు, సమస్యలు తక్షణమే పరిష్కరించడం మన ప్రధాన బాధ్యత. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజల సమస్యల పట్ల అత్యంత సున్నితంగా స్పందిస్తున్నారు. ఆయన ఆదేశాల మేరకు ప్రతి సమస్యకు సమర్థమైన పరిష్కారం చూపించేందుకు కృషి కొనసాగుతుంది," అని హరీష్ బాబు తెలిపారు.

ఈ సందర్శనలో బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

AP 4PG 31 10 2025 FRIDAY qxp_Layout 1 31-10-2025 05:35 AM Page 2



## టిడిపి నేతలు, కార్యకర్తల ఆధ్వర్యంలో జి ఆర్ నాయుడు జన్మదిన వేడుకలు



యాడికి, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. యాడికి మండల కేంద్రంలోని జి ఆర్ నాయుడు కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పరిమి చరణ్, గొర్తి ఉమేష్, తిరంపురం నీలకంఠ, వెలిగండ్ల ఆదినారాయణ, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, దడియాల ఆది, మేస్త్రి చంద్ర, గండికోట లక్ష్మణ్, తాండ్ర విక్రమ్, సుభాన్, హాజీ, చాంద్ బాషా, ఫైబర్ చందు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



యాడికి, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

ప్రభుత్వ వైద్య కాలేజీలను ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ యత్నాలను వ్యతిరేకిస్తూ యాడికి మండలంలోని రాయలచెరువు గ్రామంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు గురువారం వైసీపీ శ్రేణులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. పేద వైద్య విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు, వెంకట్రామిరెడ్డి, తలారి నాగేష్, నగరూరు బ్రహ్మానందరెడ్డి, నార్పల సత్యనారాయణరెడ్డి, వెంకట శివారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నేటి నుండి విత్తన పప్పు సెనగ రిజిస్ట్రేషన్ ప్రారంభం



యాడికి, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

యాడికి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో విత్తన పప్పు సెనగ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నేటి నుండి ప్రారంభం కానున్నదని యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం యాడికి మండలానికి 600 క్వింటాళ్ల విత్తన పప్పు సెనగను మంజూరు చేసిందని,

ఒక క్వింటాల్ విత్తన పప్పు సెనగ పూర్తి ధర రూ.7,800 కాగా, అందులో ప్రభుత్వం రూ.1,950 రాయితీని అందజేస్తోందని, రైతు వాటా రూ.5,850 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం రైతులు రైతు సేవ కేంద్రాలకు వచ్చేటప్పుడు తమ మొబైల్ ఫోన్ మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని, రైతులు సమయానికి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని ఈ ప్రభుత్వ సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానము



యాడికి, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాద్ తెలిపారు. యాడికి టీడీపీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తన 55వ పుట్టినరోజు శుభ సందర్భంగా భార్య లక్ష్మి, కుమారుడు ఉమేష్‌తో కలిసి ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 55వ జన్మదినాన్ని జరుపుకుంటున్న గొర్తి రుద్రమ నాయుడుకు ఆశ్రమ ఫౌండర్ మరియు ఆశ్రమంలోని వృద్ధులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్తి ఉమేష్, దామినేని నరసింహచౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, పామిశెట్టి గోపి, హాజీ మస్తాన్, హాజీ పీరా, తెల్లాకుల వెంకటేష్, పత్తికొండ బాలు, ఫైబర్ చందు, మహమ్మద్ రఫీక్, డేవిడ్, చికెన్‌షాప్ వలి, నరసింహ, శాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కూటమి పాలనలో రైతుల పరిస్థితి దారుణం

- గత ఖరీఫ్, రబీలో నష్టపోయిన అన్నదాతలు
- ఈ ఖరీఫ్‌లోనూ వెంటాడిన వర్షాభావ పరిస్థితులు
- ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించని ప్రభుత్వం
- రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు లేని దయనీయం
- మీరు సీఎంగా ఉన్నప్పుడు ప్రభుత్వమే పంటల బీమా ప్రీమియం కట్టిన పరిస్థితి
- నేడు చంద్రబాబు వచ్చాక ఉచిత బీమాకు మంగళం పాడారు
- హంద్రీనీవా విస్తరణ పనులు చేసినా వస్తోంది 2800 క్యూసెక్కులే
- జిల్లాలో నామమాత్రంగా మొంథా తుఫాను ప్రభావం
- కోత దశలోని పంటలతో ఆందోళనలో రైతులు
- వీడియో కాన్ఫరెన్స్‌లో వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లిన అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గత ఖరీఫ్, రబీతో పాటు ఈ ఖరీఫ్‌లోనూ రైతులు నష్టపోయినట్లు చెప్పారు. మెంథా తుఫాను ప్రభావంపై వైఎస్ఆర్‌సీపీ జిల్లాల అధ్యక్షులు, రీజనల్ కో ఆర్డినేటర్లతో గురువారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను తర్వాత నెలకొన్న పరిస్థితులు, పంట, ఇతర నష్టంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతపురం నుంచి హాజరైన అనంత వెంకటరామిరెడ్డి జిల్లాలో రైతులు పడుతున్న ఇబ్బందులను వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో మొయ్థా తుఫాను ప్రభావం పెద్దగా లేకపోయినా రైతులు కరువు కోరల్లోకి వెళ్తున్నారని తెలియజేశారు. వైఎస్ జగన్‌తో అనంత ఏమన్నారంటే.. "జిల్లాలో వర్షాభావ పరిస్థితులతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. జూన్‌లో విత్తనం వేస్తే 60 రోజులు వర్షాలు కురవలేదు. ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ గురించి ప్రస్తావన చేయడం లేదు. చంద్రబాబు%-%కరువు రెండూ కవల పిల్లలు అని వైఎస్ రాజశేఖరరెడ్డి చెప్పేవారు. ఆ పరిస్థితి మళ్లీ జిల్లాలో వచ్చింది. గత ఏడాది ఖరీఫ్, రబీలో దెబ్బతిన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో కూడా అదే పరిస్థితి వచ్చింది. మొక్క జొన్న పంటకు గిట్టుబాటు ధర లేదు. క్వింటా రూ.2800 ఉంటే ఇప్పుడు రూ.1800కు పలుకుతోంది. ఏ పంట వేసినా గిట్టుబాటు ధర లేదు. ఉల్లి రైతుల పరిస్థితి అలాగే ఉంది. ప్రభుత్వం దళారులకు మద్దతుగా నిలుస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చిక పెద్ద ఎత్తున వ్యవసాయ రంగం దెబ్బతినింది. మాటలకే పరిమతం అవుతున్నారు. తుఫాన్‌తో దెబ్బతిన్న రైతులతో పాటు వర్షాభావ పరిస్థితులతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతుల కష్టాలపై కూడా పార్టీ ఒక నిర్ణయం తీసుకోవాలి. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రెండు ఖరీఫ్, ఒక రబీ సీజన్ ముగిసింది. ఎక్కడా ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వలేదు. నిన్న కూడా చంద్రబాబు ఎవరైతే ఇన్సూరెన్స్ కట్టారో వాళ్లకు నష్టపరిహారం అందిస్తామని చెబుతున్నారు. మీరు (వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి) ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వమే ప్రీమియం చెల్లించేది. కానీ నేడు ఆ పరిస్థితి లేదు. మనం అధికారంలో ఉన్నప్పుడు హంద్రీనీవా 6300 క్యూసెక్కులకు పెంచుతూ జీవో ఇచ్చి టెండర్లు కూడా పూర్తి చేశాం. ఈ ప్రభుత్వం వచ్చాక 3850 క్యూసెక్కులకు చేశారు. మొదటి విడతకు దాదాపు రూ.800 కోట్లు ఖర్చు చేశారు. కానీ 3850 క్యూసెక్కులు రావడం లేదు. కేవలం 2800 క్యూసెక్కులే వస్తున్నాయి. దీనిపై కూడా పార్టీ ఓ నిర్ణయం తీసుకోవాలి. ఇక మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై మనం చేపట్టిన కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన వస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో సంతకాల సేకరణ శిబిరాలు పెడుతుంటే గత ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసిన వాళ్లు కూడా వచ్చి సంతకాలు చేస్తున్నారు" అని వైఎస్ జగన్ దృష్టికి అనంత వెంకటరామిరెడ్డి తీసుకెళ్లారు.

### జిల్లాలో నామమాత్రంగా మొంథా తుఫాన్ ప్రభావం

జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం ఉరవకొండ, గుంతకల్లు, రాయదుర్గం, శెట్టూరు, బొమ్మనహాల్, బ్రహ్మసముద్రం, విడపనకల్లు మండలాలపై పడిందని అనంత వెంకటరామిరెడ్డి తెలియజేశారు. గుమ్మఘట్ట, శింగనమల, పెద్దవడుగూరు, కణేకల్లు, పుట్లూరు, నార్పల మండలాల్లో మోస్తరు వర్షాలు కురిశాయన్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ, పత్తి, మొక్కజొన్న, వరి పంటలు ప్రస్తుతం కోత దశలో ఉన్నాయన్నారు. పంటలు తొలగిస్తే తడిసిపోతుంది.. తొలగించకపోతే మొలకలు వస్తాయన్న ఆందోళన రైతుల్లో నెలకొందని తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న, వేరుశనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని చెప్పారు. తుఫాను కారణంగా బొమ్మనహాళ్ మండలం హరేసముద్రం, బుక్కరాయ-సముద్రం మండలం నీలాంపల్లి గ్రామాల్లో రెండు ఇళ్లు కూలిపోయినట్లు తెలిపారు. వేదవతి, హగరి నదుల్లో వరద కారణంగా పరివాహక ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయన్నారు. అదేవిధంగా గుమ్మఘట్ట, కణేకల్లు, బొమ్మనహాల్ మండలాల్లో కొన్ని రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. ఉరవకొండలోని ఇందిరా నగర్, ఈశ్వరమ్మ ఆలయ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, ఎస్ఎల్ఎన్ కాలనీ, సీవీవీ నగర్, శివరామిరెడ్డి కాలనీలు తుఫాను ప్రభావానికి గురైనట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో మగ్గాల గుంతల్లోకి నీరు చేరడంతో మగ్గాలు దెబ్బతిన్నాయని చెప్పారు

## మెరుగైన సేవలు అందిస్తున్న అంగన్వాడి కేంద్రాలు



గుంతకల్, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

గుంతకల్ రెవెన్యూ డివిజనల్ మెంబర్ డాక్టర్ ఎస్. హరిప్రసాద్ యాదవ్ 30-10-2025న గురువారం గుంతకల్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ నందు మరియు హౌసింగ్ బోర్డ్ ఏరియా లో నిర్వహించిన అంగన్వాడి టీచర్ల సెక్టర్ సమావేశంలో గుంతకల్ రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఎస్. హరి ప్రసాద్ యాదవ్ పాల్గొని ప్రసంగిస్తూ అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లు తక్కువ చాలీచాలని జీతంతో మెరుగైన సేవలందించడం అభినందినీయమని వారు ఎక్కడ రాజీ పడకుండా మరింత బాధ్యతాయుతంగా చిన్నారుల ఎత్తు, బరువులను పోషన్ ట్రాకర్ యాప్తో పాటు రిజిస్టర్లలో తప్పని సరిగా నమోదు చేస్తూ కేంద్రాల నిర్వహణలో సిబ్బంది సమయ పాలన పాటిస్తూ చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని అలాగే పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తూ ప్రీస్కూల్ హాజరు శాతం పెరిగేలా చూడాలని పలు సూచనలు, సలహాలను అందించారు అంగన్వాడి సూపర్వైజర్ శ్రీమతి పద్మావతి తో పాటు ఇందులో అరువై మూడు అంగనవాడి కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు

## తుఫాను ప్రభావంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను డైవర్ట్ చేసేందుకు వైసీపీ చేస్తున్న కుట్ర ఇదంతా



మడకశిర, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

భగవద్గీతని అవమానపరిచినట్లు వైసీపీ, అనుకూల సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాలను ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు ఖండించారు. తాను హిందువునని, రాజ్యాంగం వలనే దళితుల జీవితాల్లో వెలుగులు వచ్చాయని ఎంఎస్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ... "గత రెండు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, అనుకూల సోసిల్ మీడియా, మరికొన్ని యూటూబ్ చానల్స్ లో నేను భగవద్గీతని అవమాన, అగౌరవ పరిచినట్లు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు. నేను ఎక్కడా కూడా భగవద్గీతను గాని, ఇతర మత గ్రంథాలను కించపరిచినట్లు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కేవలం డా.బిఆర్ అంబేద్కర్ గారి గొప్పతనం, భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించే ప్రయత్నం మాత్రమే చేశాను. భగవద్గీత, ఖురాన్ వంటి మహా గ్రంథాల వలన దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదు. కానీ రాజ్యాంగం వలన దళితుల జీవిత ప్రమాణాలు మెరుగుపడ్డాయి అని మాత్రమే తెలియజేయడం జరిగింది తప్ప ఎక్కడా భగవద్గీతను అవమానపరిచే వ్యాఖ్యలు చేయలేదు. హిందూ సమాజాన్ని కించపరిచే వ్యాఖ్యలు నేను చేయలేదు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రస్తుత పరస్తితులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చేస్తున్నటువంటి కార్యక్రమాలపై ప్రజలు హర్షిస్తున్న నేపథ్యంలో వాటిని డైవర్ట్ చేసేందుకు వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న కుట్రలో భాగంగా నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు. నేను హిందూవుని, దళితుడిని. గౌరవ ముఖ్యమంత్రి గారు నాకు టిటిడి పాలకమండలి సభ్యుడిగా అవకాశం ఇచ్చారు. నా నియోజికవర్గంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించాలని ఎనిమిది నిలల క్రితమే నేను లేఖ రాయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో 5000 దేవాళయాలు నిర్మించాలని టిటిడిని ఆదేశిస్తే ఎక్కువ శాతం గుడులు దళితవాడల్లోనే నిర్మించాలని టిటిడి బోర్డుకి విజ్ఞప్తి చేసినవాడిని నేను. కానీ కొన్ని వైసీపీ సోషల్ మీడియా బ్యాచ్ పనిగట్టుకొని నేను క్రైస్తవుడిని అని అసత్యపు ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా నేను వైసీపీ నాయకులు సవాల్ విసురుతున్నా... నేను పుట్టిన ఊరికి వెళ్ళి మా ఫ్యామిలీ గురించి పూర్తిగా విచారణ చేసుకోవచ్చు. నేను హిందువుడిని. వేంకటేశ్వర స్వామి భక్తుడిని. మీ కరుణాకర్ రెడ్డిలాగా ఇంట్లో ఒక మతాన్ని ఆచరిస్తూ పదవుల కోసం బయట హిందువుడిలా డ్రామాలు ఆడేటటువంటి వ్యక్తిని నేను కాను. దయచేసి వైసీపీ చేస్తున్న కుట్రలో భాగస్వామ్యం కావొద్దని నా హిందూ సమాజాన్ని కోరుతున్నాను. భగవద్గీతను నేను కించపరిచానని మీ మనోభావాలు దెబ్బతిని ఉంటే నేను ఒక హిందూ సోదరుడిగా మీకు క్షమాపణలు కోరుతున్నాను" అని అన్నారు




## కేజీబీవీ లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే



ఆత్మకూరు, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని కేజీబీవీ లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి గురువారం రోజున రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం కేజీబీవీ నందు కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేశారు .రాష్ట్రవ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లను విద్యార్థినిలకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రత్యేక చొరవ చూపారని విద్యార్థినిల యొక్క భవిష్యత్తును మెరుగుపరిచే విధంగా అన్ని కేజీబీవీ లోను కంప్యూటర్ ల్యాబ్ ల ఏర్పాటు చేయడం జరిగిందిని ఎమ్మెల్యే అన్నారు.

## ఉపాధి హామీ మస్టర్లను పరిశీలించిన డ్వామ పిడి



కూడేరు, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీలో చేపట్టిన ఉపాధి హామీ పనుల మాస్టర్లను గురువారం రోజున డ్వామా పిడి శ్రీ సలీం భాష మరియు ఉరవకొండ క్లస్టర్ ఏపిడి విజయ్ కుమార్ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ఫీడర్ ఛానల్ పనిని క్షేత్రస్థాయిలో మస్టర్ లను వెరిఫికేషన్ చేయడం జరిగింది. తదనంతరం మరుట్ల-2 లో క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తున్నటువంటి ఈ-కేవైసీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని జాబ్ కార్డులో ఉన్న ప్రతి కూలి లేదా శ్రామికుడు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీ పోలేరయ్య, టి ఏ అనిల్ కుమార్ సంబందిత గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం చేయండి



మడకశిర, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

శుక్రవారం ఉదయం 10:00 గంటలకు గుడిబండ మండలం మోపురుగుండు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప గారు పాల్గొంటారు. కావున పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు నూతనంగా ఎన్నుకోబడిన పంచాయతీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మడకశిర నియోజకవర్గం

AP 4PG 31 10 2025 FRIDAY qxp_Layout 1 31-10-2025 05:35 AM Page 3



# పవిత్రమురిడి ఆంజనేయ స్వామి దేవాలయాలను అపవిత్రం చేస్తున్నారు

రాయదుర్గం, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

అనంతపురం. అనంతపురం ప్రెషక్లబ్ నందు బి. ఎస్. పి. పార్టీ ఆధ్వర్యంలో రాయదుర్గం నియోజకవర్గంలో పవిత్రమురిడి ఆంజనేయ స్వామి దేవాలయాలను ఇష్టారాజ్యంగా తమ రాజకీయ స్వార్థాలకు వాడుకుంటూ దేవాలయాలను అపవిత్రం చేస్తూ దేవాలయాలలోనే అశ్లీలమైన అసభ్యమైన కార్యకలాపాలను కూడా నిర్వహిస్తూ లక్షల మంది భక్తాదుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఇందుకోసం దుర్వినియోగం కూడా చేస్తూ ఉన్నారు.

గతంలో శ్రీకృష్ణదేవరాయల కాలమునాటి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వాముల వారి విగ్రహాలను తీసి బయటపెట్టి ఆ తర్వాత మళ్లీ యథాస్థానంలో ఉంచిన విషయాన్ని మీడియా ద్వారా అందరికీ తెలియపరచినప్పటికీ కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఒకసారి ప్రాణ ప్రతిష్ట చేసిన విగ్రహాలను అక్కడ నుంచి కదిలించి వేరే చోటకు తరలించి ఆ తర్వాత తిరిగి యథాస్థానంలో ఉంచినప్పటికీ ఆ పవిత్రత తిరిగి రాదనే విషయం తెలిసి కూడా విగ్రహాలను పెకలించి అపవిత్రం చేయడం జరిగింది. ఇందులో విచిత్రం ఏమిటంటే ఏ వ్యక్తి అయితే విగ్రహాలను పెకిలించి పక్కన పెట్టించి అపవిత్రం చేయించారో అదే వ్యక్తిని అదే దేవాలయానికి ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా నియమించడం, ఇంతకన్నా ఘోరం ఇంకేమైనా ఉంటుందా అని ప్రజలు ఆలోచించాలి. ఇప్పటివరకు విగ్రహాలను ఎందుకు గర్భగుడిలో నుంచి బయటకు తెచ్చిపెట్టారో అనే విషయం బయటకు రాలేదు, ఇది గుప్త నిధుల కోసం జరిగినదని ప్రజలందరూ భావిస్తున్నప్పటికీ వాస్తవాలను బయటకు పొక్కనివ్వలేదు.దీని వెనకాల ఎవరున్నారు ఏ రాజకీయ శక్తి ఉందో ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలి.

ఇక ప్రస్తుతం చర్చనీయంగా ఉన్న విషయం ఏమిటంటే గతంలో మురడి ఆంజనేయ-స్వామి ఆలయంలో పూజారిగా ఉంటూ అక్రమ సంబంధాలు అశ్లీలంతో భార్యకు పట్టుబడి సాక్షాత్తు అతని భార్య ద్వారానే అత్యంత నీచమైన అశ్లీలమైన ఫోటోలు ఆడియోలు అన్నింటిని బహిర్గతం చేసి మీడియా కోడై కూసినప్పుడు తన మీద తన




భార్యనే క్రిమినల్ కేసు పెట్టినప్పుడు తన పూజారి పదవికి రాజీనామా చేసి ప్రజలకు కనబడకుండా వెళ్లిపోయిన ఆ సదరు పూజారి ప్రభుత్వం మారిన వెంటనే తిరిగి వచ్చి అందర్నీ మేనేజ్ చేసుకుని తన భార్యతోనూ, గ్రామ సర్పంచ్ తోనూ ఇతర గ్రామ పెద్దలు అనబడే కొంతమంది వ్యక్తులతోనూ రికమండేషన్ లెటర్లు తీసుకోవడం అలాగే సాక్షాత్తు ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ప్రజా సంక్షేమాన్ని చూసుకోవాల్సినటువంటి బాధ్యత కలిగిన ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు గారితో తనకు పూజారి పదవి మళ్ళీ ఇవ్వాలని రికమండేషన్ లెటర్ తీసుకొని అన్ని కలిపి ఎండోమెంట్ కమిషనర్ గారికి అర్జీ పెట్టుకోవడం చాలా ఘోరాతి ఘోరమైన విషయం. ఒక వ్యక్తిపై అసభ్యమైన అశ్లీలమైన ఫోటోలు వీడియోలు అలాగే ఆడియో క్లిప్పులు సోషల్ మీడియాలో కుప్పలు తెప్పలుగా సాక్ష్యాలు ఉన్నప్పటికీ అలాంటి వ్యక్తిని తిరిగి పవిత్రమైనటువంటి దేవాలయంలో అర్చకునిగా నియమించాలని రికమండేషన్ లెటర్ ఇవ్వడం ఎంత నీచమైనదో తెలియదా ? ప్రజలకు తెలియకుండా లెటర్ ఇచ్చినప్పటికీ నిజాన్ని ఎవరైనా దాచ గలుగుతారా ?

ఇప్పుడు మేము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ గారిని అడుగుతున్నాము ,ఒకవేళ ఆ పూజారిని దేవస్థానములో తిరిగి అర్చకునిగా నియమిస్తే దానిపై తీవ్రమైన ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని బహుజన సమాజ్ పార్టీ హెచ్చరిస్తుంది. అదేవిధంగా ఆ నీచమైనటువంటి వ్యక్తిని అర్చకునిగా నియమించాలని రికమండేషన్ లెటర్ ఇచ్చిన

# శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలకు 6 మంది రాష్ట్ర మంత్రులతో కమిటీ

పుట్టపర్తి, అక్టోబర్ 30 (అనంత ప్రభ)

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయాంతోత్సవాలనురాష్ట్ర పండుగ గా గుర్తించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర కోరిన మేరకు కూటమి ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రుల కమిటీ ఏర్పాటు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా బాబా వేడుకల సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధికి పర్యాటక తరపున నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా తమ లేఖ ద్వారా నిధులు ఇవ్వాలని కోరడంతో అందుకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెంటనే స్పందించి పుట్టపర్తి సత్యసాయిబాబా వేడుకలకు రూ.10 కోట్లు నిధులను కేటాయిస్తూ పర్యటకశాఖ ఈనెల 29న ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ ద్వారా పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ శాఖ మంత్రి నారాయణను కోరడంతో పురపాలక శాఖ మంత్రి వెంటనే స్పందించి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను



ఘనంగా నిర్వహించాలని అందుకు ప్రత్యేక నిధులకు కేటాయిస్తూ ఏర్పాట్ల కోసం రాష్ట్ర మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విన్నపం మేరకు పుట్టపర్తి సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్ బాబా ఉత్సవాల కమిటీ చైర్మన్ గా ,పయ్యావుల కేశవ్ , సత్యకుమార్ యాదవ్ ,కందుల దుర్గేష్ , సవిత,ఆనం రామనారాయణ రెడ్డి లను సభ్యులుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. మంత్రులకమిటీ ఏర్పాటు పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ,కూటమి ప్రభుత్వానికి ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు









# మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

## త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

## బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. డయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

# డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే




రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్‌ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్‌గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహాలుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహాలకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

# వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం

మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

%ఒత్తిడి

మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి

బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం

నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి

బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.



అలసట తగ్గి...

బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

# డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి


**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?




సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-న్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com